
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు



తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



మోటపలుకుల వెంకట్-తెలంగాణ జీవగడ్డ ఎడిటర్


ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 25-01-2026 సంపుటి :02 సంచిక : 105 పేజీలు :02 వెల : 3.00


## ఆపరేషన్ సిందూర్‌పైనే
# అభిప్రాయ భేదాలు
### శశిథరూర్ వెల్లడి



కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారున్యూఢిల్లీ: పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు.

3 లో



# మేడారం కిటకిట..

## ఒక్కరోజే 3 లక్షల మందికు పైగా
## జోరుగా ముందస్తు మొక్కులు
### 3 లక్షల మందికు పైగా తరలివచ్చిన భక్తులు



భక్తులతో మేడారం కిటకిటలాడుతోంది. జాతరకు సమయం దగ్గరపడడంతో.. భక్తులు ముందస్తుగానే చేరుకుని తమతమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. దీంతో మేడారం కిటకిటలాడుతోంది. నిన్న ఒక్కరోజే 3 లక్షల మందికి పైగా భక్తులు విచ్చేసినట్లు అధికార వర్గాలు తెలుపుతున్నాయి. తాడ్వాయి(ములుగు): మేడారం(వీవఝుతీఝువి) మహా జాతరకు మరో ఐదు రోజుల వ్యవధే ఉంది. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున మేడారం తరలివస్తు న్నారు. మహా జాతరను తలపించేలా ప్రధాన కూడళ్లు, గద్దెలు, జంపన్నవాగు స్నాన ఘట్టాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు, ఆర్టీసీ బస్టాండ్?, పార్కింగ్? స్థలాలు, విడిది చేస్తే అటవీ ప్రాంతాల్లో భక్తజనంతో శుక్రవారం రద్దీగా మారాయి. 3 లక్షల మందికి పైగా భక్తులు ప్రైవేటు, ఆర్టీసీ వాహనాల్లో తరలివచ్చారు. దీంతో రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. సమ్మక్క, సారలమ్మలకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన భక్తులతో మేడారం పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి.వనదేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులు ముం దుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ద్వారా ఎత్తు బంగారం(బెల్లం) నెత్తిన మొస్తూ కాలినడకన దేవస్థానంలోని తల్లుల గద్దెలకు చేరుకున్నారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలలో చీరె, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, ఒడిబియ్యం, యాట మొక్కులను చెల్లించుకుని తల్లీ సల్లంగా చూడు.. మహా జాతరకు వస్తాం అని వేడుకున్నారు.

# ఇస్లాం ఆవిర్భావం కంటే ముందు నుంచీ
## భారత్-ఇరాన్ బంధం

ఇస్లాం ఆవిర్భావం కంటే వందల సంవత్సరాల ముందే ఇరాన్, భారతదేశం మధ్య పటిష్టమైన బంధం ఏర్పడిందని ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ భారత ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకిమ్ ఇలాహీ పేర్కొన్నారు. ఆ బంధం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



3 లో




# కీలక భేటీ..

# సిట్ విచారణతో ఉక్కిరిబిక్కిరి

**ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్**
**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ రావు సహా ముఖ్య నేతలు సమావేశం**
**మధ్యాహ్నం ఎర్రవల్లి ఫాంహౌస్‌లో సమావేశం**

హైదరాబాద్, జనవరి 24: మాజీ మంత్రులు కేటీఆర్ , హరీశ్ రావు శనివారం మధ్యాహ్నం ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లనున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్‌రావు సహా ముఖ్య నేతలు సమావేశం కానున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణలతో బీఆర్ఎస్ నాయకత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి కేటీఆర్, హరీశ్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే.గులాబీ బాస్‌కు కూడా సిట్ నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిట్ దూకుడు, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్‌తో బీఆర్ఎస్ నేతలు చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతలకు మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

### స్టార్టప్‌లకు కేంద్రంగా
# టీ-హబ్
### సీఎస్‌కు సీఎం రేవంత్ ఆదేశాలు



టీ-హబ్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టీ-హబ్ కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

3 లో

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



# డబ్బు రాజకీయాలకు చరమగీతం పాడాలి




ప్రజా రాజకీయాలకు జీవం పోయాలి

రాజ్యాధికార సాధనలో మన ఓటే ఆయుధం

బానిసగా బ్రతుకుదామా, ఆత్మగౌరవంతో

అధికారం సాధించుకుందామా...?

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ సత్తా చాటుదాం

బల్దియా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీఆర్పీ కార్యాచరణ

ఆశావహులు కత్తెర గుర్తు కోసం సంప్రదించగలరు

అగ్రవర్ణాల పార్టీల అభ్యర్థులను ఓడించడమే

లక్ష్యంగా ముందుకు సాగుదాం

టీఆర్పీ కత్తెర గుర్తుతోనే అభివృద్ధి సాధ్యం

తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ

**తెలంగాణ జీవగడ్డ, మంచిర్యాల**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుల ముఖ్య సమావేశం నిర్వహించారు.బల్దియా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణను రూపొందించారు. మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మహేష్ వర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ?మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ తో పాటుగా వివిధ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుతో బరిలోకి దిగనున్నట్లు తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కత్తెర గుర్తు తో పోటీ చేయాలని చూస్తున్న ఆశావహులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా స్వాగతం పలుకుతుందని స్పష్టం చేశారు. బానిసలుగా బ్రతుకుదామా, ఆత్మగౌరవంతో అధికారం సాధించుకుందామా అని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని లిఖించనున్నట్లు ధీమా వ్యక్తం చేసారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. యువతరం తోనే నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని, యువత రాజకీయాల్లో ముందుండాలని కోరారు. ఎవరికి భయపడేది లేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఎవరెంతో, వారికంత వాటాను సాధించుకుందామని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు కేవలం డబ్బుతోనే నడుస్తున్నాయని, ఎన్నికల్లో పెట్టిన ఖర్చును చక్రవడ్డీతో సహా సంపాదించుకుంటున్నారే తప్ప అభివృద్ధి చేసేందుకు కాదని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే నిజమైన ప్రజా రాజకీయాలు నిర్వహించబడతాయని అన్నారు. ప్రజలు నిజాయితీగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుని, అభివృద్ధికి కృషిచేసే తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ "కత్తెర గుర్తు" తో పోటీ చేయాలని ఆశించిన అభ్యర్థులు జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ 8008484689 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. తీన్మార్ మల్లన్న, రాష్ట్ర నాయకత్వం సూచనలమేరకు అభ్యర్థులకు బీ-ఫారం లు అందించనున్నట్లు తెలిపారు. పరాయి పార్టీ జెండాలను పక్కనపెట్టి బహుజనుల రాజ్యాధికారం సాధించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎత్తుకుందాం, కత్తెర గుర్తుతో అగ్రవర్ణ పార్టీల డబ్బురాజకీయాలను కత్తిరిద్దాం అని





పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు పాకాల దినకర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు దాస్యపు దీపక్, ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు ఏర్పాట్లు పూర్తి

**ములుగు జిల్లా:జనవరి24**

మేడారం జాతరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి,ఈనెల 28 నుంచి 31 వరకు సాగే మహా జాతరకు కోటి మంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.అందుకు తగ్గ ట్టుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది,పార్కింగ్ ప్రదేశా లు, ప్రయాణ ప్రాంగణాలు,వచ్చివెళ్లే మార్గాలలో ట్రాఫిక్ కనబద్దీకరణ దర్శనం సందర్భంలో రద్దీ నియంత్రణ భద్రత తదితర అంశాలకు ప్రాధాన్యమిచ్చి ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ నేపథ్యంలోనే ఈ రాష్ట్ర పండగగా గుర్తింపు పొందిన మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివెళ్తున్నారు.కొంతమంది నెలరోజుల ముందు నుంచే గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్నారు.భక్తులు తరలి వస్తారని అంచనాతో పోలీస్? శాఖ దర్శనం సందర్భంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది,ఈ ఏడాది జాతర ఏర్పాట్లలో సాంకేతికతకు పెద్దపీట వేయడం గమనార్హం.జాతర విధుల్లో పోలీసు శాఖది కీలక పాత్ర ఉంది.ఈ జాతర ముగిసే వరకు 25 మంది ఐపీఎస్?ల పర్యవేక్షణలో 13 వేల మంది సిబ్బంది పని చేయనున్నారు.ఐజీ చంద్రశేఖర్?రెడ్డి ఆధ్వ ర్యంలో వరంగల్? పోలీస్ కమిషనర్? పర్యవేక్షణలో మేడారంలో రామగుండం సీపీ పర్యవేక్షణలో గద్దెలు,ట్రాఫిక్? క్రమబద్ధీకరణ,జాతర కోర్? ఏరియాలో భక్తుల రద్దీ నియంత్రణ విభాగాలు పని చేసేలా కసరత్తు చేశారు.అలాగే జాతరలో పాత నేరస్థుల సంచారం,తప్పిపోయిన వారి గుర్తింపు,దర్శన సందర్భంలో రద్దీ,ట్రాఫిక్ సమస్యలను గుర్తించేలా కృత్రిమ మేధతో సాంకేతి కతను ఉపయోగిస్తున్నారు.బివీటన్నింటి కోసం 20 డ్రోన్? కెమెరాలు,450 సీసీ కెమెరాలను కమాండ్? కంట్రో ల్? రూంతో అనుసంధానించి నిఘా ఉంచుతున్నారు.ఇక్కడ గతంలో ఏకకాలం లో అమ్మవార్ల గద్దెలను 2000 మంది దర్శించుకుంటే ప్రాంగణం రద్దీగా మారేది.కాని ఇప్పుడు ప్రాంగణం విస్తరణతో ఒకేసారి 8-9 వేల మంది దర్శించుకునే సదుపాయం అందుబాటు లోకి వచ్చిందని అధికారు లు పేర్కొన్నారు.గతంలో సమ్మక్క-సారల మ్మ గద్దెల పక్కన పగిడిద్ద రాజు, గోవిందరాజుల గద్దెలుండేవి. భక్తులు ఆ ప్రాంగణం లోపల వెనక్కి ముందుకు తిరిగేవారు. పునర్నిర్మాణంతో గద్దెలన్నీ ఒకే వరుసలోకి రావడంతో ఆ సమస్య వస్తుందని చెబుతున్నారు.జాతరలో భక్తుల రద్దీ అనుగుణంగా ప్రైవేటు వాహనాలకు ఊరట్టం గ్రామం వద్ద 33 పార్కింగ్? ప్రదేశాలు ఏర్పాటు చేశారు.అలాగే గద్దెలకు సమీపం లోనే ఆర్టీసీ బస్టాండ్?,వీఐపీ వావానాలకు పార్కింగ్? సౌకర్యం ఉంటుంది.జాతర తేదీల్లో 3 లక్షల వాహనా లొచ్చినా నిలిపేందుకు సుమారుగా 2 వేల ఎకరాల స్థలాన్ని సిద్ధం చేశారు.గత సంవత్సరం కంటే ఈ సారి 500 బస్సులు పెంచను న్నారు.మహిళలకు ఆధార్? గుర్తింపుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతుంది.మొబైల్? సిగ్నల్? కోసం బీఎస్?ఎన్?ఎల్? 10 తాత్కా లిక టవర్లను ఏర్పాటు చేసింది.మేడారం మహాజాతరకు చేరుకొనే మార్గంలో 39 చోట్ల రహదారులను అభి వృద్ధి చేశారు.అంతేకాదు తాడ్వాయి, పస్రా,బయ్యక్క పేట,మార్గాల్లో ఇరుకు రోడ్లను విస్తరించారు. మేడారంలో సీసీ రోడ్లు,మురుగు కాలువలు నిర్మించారు.జంపన్న వాగు వద్ద ఆధునికీకరించారు.మేడారంలోని రెండు 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాల సామర్థ్యాన్ని పెంచారు.నార్లాపూర్? వద్ద మరో 33/11 కేవీ సబ్? స్టేషన్? నిర్మించారు.విద్యుత్త్? కోసం 259 ట్రాన్స్?ఫార్మర్లు ఏర్పా టు చేశారు. జంపన్నవాగు పై నుంచి వెళ్లే లైన్ల కోసం ఎత్తయిన టవర్లను కూడా నిర్మించారు.



# ఆపరేషన్ సిందూర్‌పైనే అభిప్రాయ భేదాలు




కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారున్యూఢిల్లీ: పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు. అయితే ఈ విషయంలో తాను క్షమాపణ కోరనని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్?ను భారత్ చేపట్టింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన కేంద్ర ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉండటం సొంత పార్టీ నుంచి విమర్శలకు దారితీసింది.కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానికి కట్టుబడి ఉన్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారు. ఆపరేషన్ సిందూర్?కు ముందు తాను రాసిన ఆర్టికల్?ను థరూర్?ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గాం గురించి తాను ఆర్టికల్ రాశానని, ఉగ్రదాడులకు తగిన సైనిక స్పందన ఉండాలని అందులో చెప్పానని, అభివృద్ధిపై దృష్టిసారించిన భారత్ దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేయాలని అందులో పేర్కొన్నానని చెప్పారు. తాను ఏదైతే అభిప్రాయపడ్డానో అదేవిధంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.పార్టీ అధినాయకత్వంతో థరూర్?కు విభేదాలున్నాయని, రాహుల్ గాంధీ ఇటీవల కొచ్చి వెళ్లినప్పుడు ఆయనకు ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్ర నాయకులు సైతం థరూర్?ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ పరిణామాలపై థరూర్ సైతం అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
కీలక సమావేశానికి థరూర్ గైర్హాజర్ కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర నాయకులతో ఏఐసీసీ అధిష్ఠానం శుక్రవారంనాడు సమావేశమైంది. దీనికి కూడా శశిథరూర్ గైర్హాజరయ్యారు. పార్టీకి థరూర్ అవసరం ఇంకెంతమాత్రం లేదంటూ సందీప్ దీక్షిత్ సహా పలువురు పార్టీ నేతలు దీనిపై వ్యాఖ్యానించారు. శశిథరూర్ గైర్హాజరు వెనుక పార్టీతో విభేదాలే కారణమని ఊహాగానాలు సైతం వెలువడ్డాయి. దీనిపై తాజాగా శశిథరూర్ స్పందించారు. పార్టీ అంతర్గతం వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ డిక్లరేషన్ చేసేందుకు తాను ఇక్కడికి రాలేదని, ఇది లిటరరీ ఫెస్టివల్ అని అన్నారు. పార్టీ నాయకత్వంతోనే ఈ విషయం ప్రస్తావించగలనని, బహిరంగ వేదికలమీద కాదని చెప్పారు. సమవేశంలో పాల్గొనే విషయంలో తన అసక్తతను తెలియజేస్తూ పార్టీకి ముందస్తు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

# ఇస్లాం ఆవిర్భావం కంటే ముందు నుంచీ భారత్-ఇరాన్ బంధం

ఇస్లాం ఆవిర్భావం కంటే వందల సంవత్సరాల ముందే ఇరాన్, భారతదేశం మధ్య పటిష్టమైన బంధం ఏర్పడిందని ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ భారత ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకిమ్ ఇలాహీ పేర్కొన్నారు. ఆ బంధం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇస్లాం ఆవిర్భావం కంటే వందల సంవత్సరాల ముందే ఇరాన్, భారతదేశం మధ్య పటిష్టమైన బంధం ఏర్పడిందని ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకిమ్ ఇలాహీ పేర్కొన్నారు. ఆ బంధం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ తాత్విక పుస్తకాలను ఇరాన్?లో అధ్యయనం చేసేవారని అన్నారు. భారత్ భాగస్వామిగా ఉన్న చాబహార్ పోర్టు పురోగతిపై పూర్తి విశ్వాసం ఉందన్నారు'గణితం, ఖగోళ శాస్త్రం, వైద్యంలో భారతదేశం సాధించిన విజయాలను ఇరాన్?లో అధ్యయనం చేశారు. రెండు పురాతన నాగరికతల మధ్య బంధాన్ని ఇరాన్ ప్రజలు గౌరవిస్తారు. ఇరాన్ సుప్రీం లీడర్ రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు, సహకారం గురించి మాట్లాడుతుంటారు. ఇతర దేశాల ఆంక్షల వల్ల భారత్ ఎప్పుడూ ప్రభావితం కాలేదు. ఇరాన్, భారతదేశం మధ్య పటిష్టమైన బంధం 3000 ఏళ్ల పురాతనమైనది. ఆ సమయంలో భారత దేశ తాత్విక పుస్తకాలను ఇరాన్?లో అధ్యయనం చేసేవారు' అని హకిమ్ ఇలాహీ పేర్కొన్నారుమధ్య ఆసియా దేశాలతో వాణిజ్యం కోసం ఇరాన్?లోని చాబహార్ పోర్ట్‌లో భారత్ పెట్టుబడులు పెట్టింది. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఆ పోర్ట్ టెర్మినల్?ను భారత్ పదేళ్ల పాటు నిర్వహించనుంది. ఇటీవల ఇరాన్?తో వ్యాపారం చేసే



దేశాలపై అమెరికా 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించింది. అయితే ఈ పోర్ట్ విషయంలో మాత్రం మినహాయింపు ఇచ్చిందికాగా, ఇటీవల ఇరాన్‌లోని నిరసనల అణిచివేతను విమర్శిస్తూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి అత్యవసర సమావేశంలో ప్రవేశ పెట్టిన తీర్మానానికి భారత్ వ్యతిరేకంగా ఓటు వేసింది. దీంతో భారత ప్రభుత్వానికి ఇరాన్ రాయబారి మహ్మద్ ఫథాలీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఓటింగ్?కు 25 దేశాలు మద్దతు పలకగా, భారత్, చైనా సహా ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. మరో 14 దేశాలు ఓటింగ్?కు దూరంగా ఉన్నాయి.



# స్టార్టప్‌లకు కేంద్రంగా టీ-హబ్



టీ-హబ్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టీ-హబ్ కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.టీ-హబ్ లక్ష్యాలను నీరుగార్చేలా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందని, అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టీ-హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖండించారు. టీ-హబ్‌ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయం గురించి అమెరికా పర్యటనలో ఉన్న సీఎం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మాట్లాడారు.టీ-హబ్‌ను ప్రత్యేక స్టార్టప్‌ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు. ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్?లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ-హబ్??లో ఇతర ఆఫీసులు ఉండకూడదని, అలాంటి ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు.

# ఎక్కడ వాహనం కొంటే అక్కడే రిజిస్ట్రేషన్



హైదరాబాద్, జనవరి 24: తెలంగాణ రవాణా శాఖలో నేటి నుంచి మరిన్ని సంస్కరణలు అమలవుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఈరోజు నుంచి వాహనాల షో రూమ్ ల(డీలర్ల) వద్దే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. కొత్తగా వాహనం కొన్న వాహనదారుడు రిజిస్టేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లనవసరం లేదని.. ఎక్కడ వాహనం కొంటే అక్కడ షో రూమ్?ల వద్దనే వాహన శాశ్వత రిజిస్ట్రేషన్ చేయబడుతుందని వెల్లడించారు.వాహన శాఖలో అన్ని రకాల సేవలు ఆన్?లైన్?లోనే చేసే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సారథి పోర్టల్?లో చేరిందని... దీని ద్వారా రవాణా సేవలు సౌకర్యాలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయని మంత్రి తెలిపారు. రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీలు తీసుకొచ్చిందన్నారు. రవాణా శాఖ అనేక సంస్కరణలు తీసుకొచ్చి సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చిందని.. ప్రజలంతా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.కాగా.. తెలంగాణ రవాణా శాఖలో మరో కీలక సంస్కరణ అమల్లోకి వచ్చింది. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసే వారు రవాణా శాఖ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. వాహనం కొన్న షోరూమ్ వద్దే శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఈ మేరకు అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నూతన విధానం నేటి (శనివారం) నుంచే అమలులోకి వచ్చింది. ఇకపై డీలర్లు ఆన్?లైన్?లో అవసరమైన డాక్యుమెంట్లు అప్?లోడ్ చేసి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# నడుమపై చేతులు వేశారు



తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి బాలీవుడ్ హీరోయిన్ మౌనీరాయ్ ఓ కార్యక్రమంలో బయటపెట్టారు.

నడుమపై చేతులు వేశారు.. ఎంత చెప్పినా.. వినకుండా..

తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి బాలీవుడ్? హీరోయిన్? మౌనీరాయ్? ఓ కార్యక్రమంలో బయటపెట్టారు. హరియాణాలోని ఓ కార్యక్రమంలో ఫొటోల పేరుతో తనపై వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. 'కర్నాల్‌లో జరిగిన ఈవెంట్‌లో తాత వయసున్న ఇద్దరు అతిథులు నాతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆ సమయంలో వారిపై అసహ్యం కలిగింది.

వేదికపైకి వెళుతుండగా ఆ ఇద్దరు, వారి కుటుంబ సభ్యులు ఫొటోల పేరుతో నా నడుముపై చేతులు వేశారు. వెంటనే 'సర్? దయచేసి మీ చేతులు తీయండి' అని చెప్పాను. అయినా అతడి ప్రవర్తన మారలేదు స్టేజ్‌పై ఉండగా ఇద్దరు అంకుల్స్ అసభ్యకర రీతిలో సైగలు చేస్తూ ఇబ్బంది పెట్టారు. లో యాంగిల్‌లో వీడియోలు తీశారు.దీంతో ప్రదర్శనను అనుకున్న సమయానికన్నా ముందే ముగించాల్సి వచ్చింది. ఇంత జరిగినా వారి కుటుంబ సభ్యులుగానీ, ఈవెంట్ ఆర్గనైజర్లుగానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నాలాంటి వారికే ఇలా జరిగితే కొత్తగా పరిశ్రమలోకి వచ్చే అమ్మాయాల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. మేం నిజాయతీగా పనిచేస్తూ సంపాదించుకునే కళాకారులం. సెలబ్రేషన్స్?లోనూ భాగం అవుతుంటాం. అయితే, మేం వారి అతిథులమైనా.. వారు మాత్రం మమ్మల్ని ఇలా వేధించడం ఎంతవరకు న్యాయం' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## 'ది రాజాసాబ్' 'సహనా సహనా'

# ఫుల్ సాంగ్



ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రం 'ది రాజా సాబ్' . సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రమిది. ఇందులో మెలోడీ సాంగ్ సహనా సహనాఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్ నిధి అగర్వాల్‌పై రూపొందించిన ఈ సాంగ్? యూట్యూబ్ ను షేక్ చేస్తోంది.




## అమ్మాయి-అబ్బాయి

# కొట్లాడుకుంటే



చంద్రహాస్ హీరోగా వస్తున్న కొత్త చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. సంపత్‌ల రుద్ర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో రూపొందుతోందిచంద్రహాస్ హీరోగా వస్తున్న కొత్త చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. సంపత్? రుద్ర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్? బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్? నిర్మిస్తున్నారు. మిస్? ఇండియా ఫైనలిస్ట్ మేఘన ముఖర్జీ హీరోయిన్?గా నటించారు. హైదరాబాద్?లోని బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ కాలేజీస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సినిమా రిలీజ్? డేట్?ను ప్రకటించారు. ఫిబ్రవరి 6న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాతో భారీ విజయం అందుకోబోతున్నామని హీరో చంద్రహాస్? నమ్మకం వ్యక్తం చేశారు.దర్శకుడు సంపత్ రుద్ర మాట్లాడుతూ 'ఒక ఊరిలో ఒక అమ్మాయి, ఒక అబ్బాయి కొట్టుకుంటే ఎలా ఉంటుంది అనేదే మా బారాబర్ ప్రేమిస్తా సినిమా. పక్కా తెలంగాణ బ్యాక్ ఓవర్?లో ఫుల్? ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే సినిమా ఇది' అని అన్నారు.

